

నగర అధ్యక్షుడు నవీన్ ద్వారా నియామక పత్రం అందుకుంటున్న చెన్నేశ్వర్

షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడిగా చెన్నేశ్వర్

ఖైరతాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా బావన్‌పల్లి చెన్నేశ్వర్(రాజు) నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎ.నవీన్ ద్వారా కార్యాలయంలో చెన్నేశ్వర్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్నవర్గాల హక్కులను వారికి తెలియజేసి వాటిని సాధించే దిశగా కృషి చేస్తానని అన్నారు.



మధురానగర్ కాలనీ రహదారిలో నాలాలో నుంచి తొలగించిన వ్యర్థాలు

మధురానగర్ కాలనీలో వ్యర్థాలను తొలగించండి

వెంగళరావునగర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ డివిజన్‌లోనే అతి పెద్ద కాలనీ అయిన మధురానగర్ కాలనీలో స్వచ్ఛత లోపిస్తోంది. కాలనీ మధ్యలో నుంచి ప్రవహిస్తున్న నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను రెండు రోజుల క్రితం తీశారు. వాటిని ఎప్పటికప్పుడు రహదారిపై నుంచి తొలగించాల్సి ఉన్నా.. సంబంధిత విభాగం వారు స్పందించలేదు. దీంతో వ్యర్థాల నుంచి తీవ్ర దుర్వాసన రావడంతో స్థానికులు, పార్కుకు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీ-బ్లాక్‌లో ఇంకుడు గుంతపై పడేసిన చెట్ల కొమ్మలు, మొక్కలు, డివైడర్ పక్కన పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



జాతీయ రహదారిపై కుంగిన మ్యాన్‌హోల్

జాతీయ రహదారిపై కుంగిన మ్యాన్‌హోల్

ఖైరతాబాద్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): లక్డీకాపూల్ వెంకటేశ్వర హోటల్ చౌరస్తాలో తరచూ డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల మూతలు కుంగిపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నెల రోజుల వ్యవధిలో పక్కపక్కనే ఉన్న రెండవ మ్యాన్‌హోల్ పైకప్పు కుంగిపోయి దాదాపు అడుగు మేర గుంత పడడంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. జాతీయ రహదారి కావడంతో ట్రాఫిక్ పోలీసులు అక్కడ సూచికను అమర్చారు. కాగా, వరుసగా జాతీయ రహదారిపై మ్యాన్‌హోళ్ల కవర్లు కుంగిపోతుండడంపై జలమండలి అధికారులు దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఎరుపు రంగు చీరలో అలంకృతురాలైన బల్కంపేట ఎల్లమ్మ

అమీర్‌పేట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం పురస్కరించుకుని బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాల ప్రారంభం నుంచి రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. బల్కంపేట ఎల్లమ్మ సోమవారం ఎరుపు రంగు చీరలో అలంకృతురాలై దర్శనమిచ్చారు. సాయంత్రం అర్చకులు కార్తీక పురాణాలను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఈవో కృష్ణ, చైర్మన్ సాయిబాబా గౌడ్, ప్రధాన అర్చకులు అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తను తొలగించనందుకు.. డీసీ, ఏఎంఓహెచ్‌లకు షోకాజ్..!

- ఏడు సర్కిళ్ల అధికారుల వివరణ కోరుతూ జారీ

హైదరాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై చెత్త తొలగింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ పలువురు డీసీలు, ఏఎంఓహెచ్‌లకు పారిశుధ్య విభాగం సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పర్యవేక్షణ లోపం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించకపోవడం వల్లే ఈ దుస్థితి.. మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. నిత్యం 100 శాతం చెత్తకుప్పలు తొలగించాలని కమిషనర్ కే ఇలంబరిది పలుమార్లు నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో ఆదేశించారు. మధ్యాహ్నం 2.30 గంటలలోపు చెత్త తొలగింపు పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సికింద్రాబాద్, ఖైరతాబాద్, చార్మినార్‌జోన్ల పరిధిలోని మెహిదీపట్నం, గోషామహల్, ఖైరతాబాద్, ముషీరాబాద్, బేగంపేట, మలక్‌పేట, సంతోష్‌నగర్ సర్కిళ్ల డిప్యూటీ మునిసిపల్ కమిషనర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఏఎంఓహెచ్)లకు షోకాజ్ జారీ చేశారు. నోటీసు అందిన 24 గంటల్లో వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పంచ్ విసిరితే పతకమే

- ఆత్మరక్షణ కోసం కరాటే వైపు మొగ్గు
- జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్న విద్యార్థినులు



కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

బంజారాహిల్స్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): పంచ్ విసిరితే ఎదుటి వారు బెంబేలెత్తాల్సిందే. రింగ్‌తో దిగితే చిచ్చర పిడుగుల్లా మారిపోతారు. ఎదుటి వారిని చిత్తు చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గావించారు. ఆత్మరక్షణ కోసం నేర్చుకున్న విద్య ఇప్పుడు వారికి గుర్తింపు తీసుకొచ్చింది. మార్షల్ ఆర్ట్ నేర్చుకొని ఆత్మవిశ్వాసం పెంచుకుంటున్నారు. కన్నవారితోపాటు విద్యాబుద్ధులు నేర్పే గురువులు సహకరిస్తుండడంతో సత్తా చాటుతున్నారు బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12 ఎన్‌బీటీనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు. చదువులో కూడా తమకు ఎవరూ సాటి లేరని నిరూపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ప్రతిభకు కొదవలేదని చాటి చెబుతున్నారు.

ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అవసరం

ఆత్మరక్షణ కోసం విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్ అవసరం ఉంది. ఎన్‌బీటీనగర్‌లో పాఠశాలలో 24 మందికి ప్రతిరోజూ శిక్షణ ఇస్తున్నా. వీరు ఇప్పుడు రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణిస్తున్నారు.

- విజయ్‌కుమార్, శిక్షకుడు

18 పాఠశాలలల్లో శిక్షణ

విద్యార్థినులకు ఆత్మరక్షణ అవసరమని గ్రహించిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వారికి మార్షల్ ఆర్ట్స్‌లో ప్రవేశం కల్పించాలని భావించారు. ఆలోచన వచ్చిందే తడవుగా విద్యాశాఖ అధికారులు కరాటె శిక్షణను వివిధ పాఠశాలలో ప్రవేశపెట్టారు. షేక్‌పేట మండలం పరిధిలో 18 స్కూళ్లలో శిక్షణ జరుగుతుంది. వందమందికి పైగా విద్యార్థినులు శిక్షణ పొందుతున్నారు. ఉదయం, సాయంత్రం గంట పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆపద వస్తే ఎలా ఎదుర్కోవాలి.. ఎలా రక్షణ పొందాలి అనే అంశం నుంచి శిక్షణ మొదలవుతుంది. కొంత మంది విద్యార్థినులు మరింత శ్రద్ధ పెట్టి పోటీల వరకు వెళ్లేందుకు కఠినంగా శ్రమిస్తున్నారు.

ప్రోతతతత్సహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

కరాటేలో రాణిస్తున్న విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు. ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ మేలని తల్లిదండ్రులు భావిస్తున్నారు. మారుతున్న కాలంలో విద్యార్థినులకు ఇది చాలా అవసరమని అంటున్నారు. ఇబ్బందులను అధిగమిస్తున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఉపాధ్యాయులు కూడా శిక్షణ కాలంలో విద్యార్థినులు కోల్పోతున్న తరగతులను ప్రైవేటు క్లాసులు తీసుకుంటున్నారు. పతకాలను సాధిస్తున్న వారికి ప్రభుత్వం అండదండలు అందించాలని డిమాండ్‌లు వినిపిస్తున్నాయి.

ప్రతిభ చాటుతూ.. పతకాలు

మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నారు. ఎన్‌బీటీనగర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న భవానీ కరాటే శిక్షణ తీసుకుంటూ అన్ని రకాల పోటీల్లో ప్రతిభ చూపిస్తోంది. నాలుగేళ్లుగా శిక్షణ తీసుకుంటోంది. చదువులో కూడా సాత్తా చాటుతోంది. ఇదే పాఠశాలలో చదువుతున్న మంజుకుమారి అండర్-17 స్కూల్ గేమ్స్‌లో రజత పతకం సాధించింది. మానస అనే విద్యార్థిని ఎస్‌వీఆర్ స్కూల్‌లో చదువుతూ బ్లాక్ బెల్ట్ సొంతం చేసుకుంది. ఇదే స్కూల్ నుంచి లయవర్ష అనే విద్యార్థిని తెలంగాణ కరాటే అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో రజత పథకాన్ని సొంతం చేసుకుంది. మరో పాఠశాలలో చదువుతున్న హైమావతి 28 బంగారు పథకాలను సాధించింది. వీరు జిల్లా స్థాయిలోనే కాకుండా, రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటూ పతకాలను సాధిస్తున్నారు.





సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ ఏసీపీ హన్మంతరావు

ఆటో డ్రైవర్ల ముసుగులో రూ.18 వేల దోపిడీ

- ముగ్గురు నిందితుల అరెస్ట్
- మూడు సెల్ ఫోన్లు.. ఆటోరిక్షా, కత్తి స్వాధీనం

అమీర్‌పేట, నవంబర్ 18 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్ల ముసుగులో ప్రయాణికుడిని బెదిరించి సుమారు రూ.18వేలను దోచుకెళ్లిన ముగ్గురు నిందితుల ముఠాను సనత్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి మూడు సెల్ ఫోన్లు, ఆటోరిక్షాను స్వాధీనం చేసుకుని, వారిని రిమాండ్‌కు తరలించారు. సోమవారం సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులుతో కలిసి బాలానగర్ ఏసీపీ హన్మంతరావు వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అభిషేక్ కుమార్ నగరంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఆర్‌సీ పురంలో నివాసం ఉంటున్నాడు. వ్యక్తిగత పనిమీద కర్నూల్‌కు వెళ్లిన అభిషేక్ కుమార్ ఈనెల 16వ తేదీ అర్ధరాత్రి ఎంజీబీఎస్‌లో బస్సు దిగాడు. ఇంటికి రావడం కోసం ట్యాక్సీ కోసం ఎదురు చూస్తుండగా ఓ ఆటోలో ఉన్న ముగ్గురు అతని వద్దకు వచ్చి తాము ఆర్‌సీ పురం తీసుకుపోతామని చెప్పి బేరం కుదుర్చుకున్నారు. అభిషేక్ కుమార్‌ను ఆటోలో ఎక్కించుకుని ఆర్‌సీ పురం బయలు దేరారు. ఎర్రగడ్డ దాటిన తర్వాత భరత్‌నగర్ నుంచి యూటర్న్ తీసుకుని సనత్‌నగర్ రైల్వే స్టేషన్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకుపోయారు. ఒంటరిగా ఉన్న అభిషేక్ కుమార్‌ను బెదిరించారు. కత్తి చూపి అతని నుంచి రూ.4వేల నగదు, మొబైల్ ఫోన్ లాక్కున్నారు. అంతటితో ఆగకుండా ఫోన్‌పాస్‌వర్డ్ చెప్పమని బెదిరించి ఫోన్‌పే ద్వారా రెండు దఫాలుగా రూ.1,181, రూ.12,700 ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు.

మరింత డబ్బు కావాలని భయపెట్టడంతో బాధితుడు తన మిత్రుడైన రోహిత్ పాల్‌కు ఫోన్ చేసి రూ.200లను నిందితుల ఖాతాలోకి బదిలీ చేయించాడు. అనంతరం బాధితుడిని అక్కడే వదిలేసి పరారయ్యారు. ఈ మేరకు బాధితుడు సనత్‌నగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులను సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా సోమవారం భరత్‌నగర్‌లో పట్టుకున్నారు. ఇందులో ఆటోడ్రైవర్ ఠాకూర్ సురేందర్ సింగ్(22), బిరాదర్ సంతోష్(22), షేక్ హుజైర్ బాబా(23)ను అరెస్ట్ చేశారు. వారి నుంచి ఆటోతో పాటు మూడు మొబైల్ ఫోన్లను, కత్తిని స్వాధీనం చేసుకున్నారు.



రాజీవ్ చౌరస్తాలో ఖైరతాబాద్ యువత నిర్వహించిన అన్నదానంలో పాల్గొని వడ్డిస్తున్న బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డితో గజ్జెల ఆనంద్, కమ్మరి వినయ్, వినాయక్‌రావు, రవికాంత్‌రెడ్డి, జగ్గు, రవి తదితరులు

ఖైరతాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి)



రిజిస్ట్రేషన్ పనుల నిమిత్తం ఎర్రగడ్డ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ ఈఎస్ లక్ష్మీ నరసింహన్, ఆయన భార్య విమల నరసింహన్, డిఐజి సైదిరెడ్డిలకు గౌరవ పూర్వకంగా బొకేలను అందజేస్తున్న ఎర్రగడ్డ సబ్ రిజిస్ట్రార్ సయ్యద్ సిరాజ్ అన్వర్.

(ఎర్రగడ్డ, నవంబరు 18, ఆంధ్రజ్యోతి)



కాలిపోయిన గుడిసెలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

షార్ట్‌సర్క్యూట్ కారణంగా చెలరేగిన మంటలు

- మూడు గుడిసెలు అగ్నికి ఆహుతి
- కాలిబూడిదైన సామగ్రి, దుస్తులు

బంజారాహిల్స్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): షార్ట్‌సర్క్యూట్ కారణంగా గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదం జూబ్లీహిల్ డివిజన్‌లో చోటు చేసుకుంది. నందగిరిహిల్స్ సమీపంలోని గురుబ్రహ్మనగర్‌లో నివాసముంటున్న గిరిజనులు సోమవారం తెల్లవారుజామును పనులకు వెళ్లిపోయారు. కొద్దిసేపటికి హై ఓల్టేజీ కారణంగా షార్ట్‌సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగాయి. మూడు గుడిసెలు అగ్నికి ఆహుతి కాగా, గుడిసెల్లోని సామగ్రి, దుస్తులు కాలిబూడిదయ్యాయి. ఆ సమయంలో గుడిసెల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి వచ్చి మంటలను ఆర్పివేశారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ గురుబ్రహ్మనగర్‌కు వచ్చి కాలిపోయిన గుడిసెలను పరిశీలించారు. గురుబ్రహ్మనగర్ ఏర్పడి 30 ఏళ్లు అవుతున్నా ఇక్కడ నివాసం ఉంటున్న గిరిజనులకు పక్కా గృహాలు అందుబాటులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి ఇక్కడ డబుల్ బెడ్‌రూంలు నిర్మించాలని విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. ఇంతలో ఎన్నికలు రావడంతో మరుగున పడిందని ఇప్పటికైనా పాలకులు బస్తీవాసులకు న్యాయం చేయాలని కోరారు.

ఏజీ ఆఫీసులో ఆడిట్ వీక్ ప్రారంభం



ఆడిట్ వారోత్సవాల సందర్భంగా ఏజీ ఆఫీసు అధికారులతో ఎన్వీఎస్ రెడ్డి

ఖైరతాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కార్యనిర్వాహక శాఖలో పారదర్శకత, జవాబుదారితనాన్ని నిర్ధారించడంలో కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) పాత్ర కీలకమని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. సోమవారం ఏజీ ఆఫీసులో ఈనెల 18 నుంచి 22 వరకు జరిగే నాలుగవ ఆడిట్ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎన్‌వీఎస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ప్రపంచ ప్రమాణాలకు చేరువలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని, ఇలాంటి నగరానికి మెట్రో రైలు లాంటి మాస్ ట్రాన్సిట్ సిస్టం ప్రాముఖ్యతను ఆయన వివరించారు. సాంకేతికత, ఆవిష్కరణల వినియోగం, ద్వారా అభివృద్ధి చెందుతున్న సవాళ్లను కాగ్ స్వీకరించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏజీ ఆఫీసు డైరెక్టర్ జనరల్ సిశైలజ, ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ చందా మధుకర్ పండిత్, డైరెక్టర్ జనరల్ హేమ మునివెంకటప్ప, అకౌంటెంట్ జనరల్ మాధవి, ప్రిన్సిపాల్ డైరెక్టర్ వీఎంఎల్ నవల్ కిషోర్ పాల్గొన్నారు.

27న అంబేడ్కర్ వర్సిటీలో వంటా వార్పు



డా.బి.ఆర్ అంబేడ్కర్ వర్సిటీలో నిరసన వ్యక్తం చేస్తున్న వర్సిటీ ఐక్య కార్యాచరణ సమితి నేతలు, ఉద్యోగులు

హైదరాబాద్‌సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి అంబేడ్కర్ వర్సిటీలో భూ కేటాయింపు లేఖను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న వర్సిటీలో 'వంటా వార్పు' కార్యక్రమం నిర్వహించనున్నట్టు వర్సిటీ ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) చైర్‌పర్సన్ ప్రొ.పల్లవీ కాబ్డే తెలిపారు. డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో పది ఎకరాల స్థలం జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జె.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ)కు కేటాయించాలనే ప్రభుత్వ లేఖను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జూబ్లీహిల్స్ వర్సిటీ ఆవరణలో సోమవారం ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా.పి.వేణు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో 60 రోజులుగా నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధకరమన్నారు. నిరసనలో జేఏసీ నేతలు ప్రొ.పుష్పా చక్రపాణి, ప్రొ. ఆనంద్ పవార్, ప్రొ.చంద్రకళ, డా.ప్రమీలా కౌతావత్, ప్రొ.మేరీ సునందా, కాంతం ప్రేమ్ కుమార్, బ్రహ్మానంద నాయుడు, డా.అవినాష్, డా.కిషోర్, డా.రాఘవేంద్ర, అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగులు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రంఅందజేస్తున్న నాయకులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): బెస్ట్ అవైలబుల్ స్కీంలో పెండింగ్‌లో ఉన్న రూ. 175 కోట్ల బకాయిలను తక్షణమే విడు దల చేయాలని భారత విద్యార్థి సమాఖ్య(ఎస్‌ఎఫ్‌ఐ) హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్ గువేరా, అశోక్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి సోమవారం వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 25 వేలమంది పిల్లలు చదువుకుంటున్నారని తెలిపారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా పట్టించుకోకపోవడంతో దళిత, గిరిజన విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడే అవకాశం ఉందన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 8 నెలలు బకాయిలు చెల్లించలేదని, కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా.. నేటికీ బిల్లులు రాకపోవడంతో పేద పిల్లలు చదువులు నష్టపోయే ప్రమాదముందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో పిల్లలకు వసతి, భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే బకాయిలను విడుదల చేసి నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమాన్‌నాయక్, సహాయ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ కొత్త కార్యవర్గం

తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

ఖైరతాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ కొత్త కార్యవర్గం కోసం ఎల్‌బీ స్టేడియంలో ఆదివారం రాత్రి ఎన్నికలు జరిగాయని పరిశీలకులు ఆలిండియా అసోసియేషన్ నుంచి భగీరథ, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నుంచి ఓంప్రకాష్ యాదవ్, రిటర్నింగ్ అధికారి న్యాయవాది మోహనకృష్ణ తెలిపారు. ఈ మేరకు వారు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం.రాజగోపాల్, ప్రధానకార్యదర్శిగా ఎంవీ.రామకృష్ణ ఎన్నికయ్యారు. కోశాధికారిగా అబ్బాస్ ఇక్బాల్‌సానియా, అదనపు ప్రధానకార్యదర్శిగా విట్టల, ఉపాధ్యక్షులుగా కృష్ణమూర్తి, యాదయ్య, సంయుక్త కార్యదర్శులుగా అనిల్‌కుమార్, అంజనేయులు, సత్తయ్య, సిద్ధార్థను నియమించారు. ఈ కార్యవర్గం 2028వ సంవత్సరం వరకు కొనసాగుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎం.రాజ్‌గోపాల్, ప్రధానకార్యదర్శి ఎంవీ.రామకృష్ణ మాట్లాడుతూ.. రోలర్ స్కేటింగ్‌లో తెలంగాణను దేశంలో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తామన్నారు.



ప్రజావాణిలో ప్రజల నుంచి విన్నపాలు స్వీకరిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

ప్రజావాణి విన్నపాలను సత్వరమే పరిష్కరించాలి

- డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన విన్నపాలు వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్ జీహెచ్‌ఎంసీ ప్రధానకార్యాలయంలో ప్రజావాణిలో డిప్యూటీ మేయర్‌తో పాటు అడిషనల్ కమిషనర్లు సోమవారం ప్రజల నుంచి విన్నపాలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం చేయడంలో జాప్యం జరిగితే వాటికి గలన కారణాలు లిఖిత పూర్వకంగా తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు కే.శివకుమార్ నాయుడు, రఘు ప్రసాద్, సుభద్రదేవి, యాదగిరిరావు, సామ్రాట్ అశోక్, సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు. జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా మొత్తం 177 విన్నపాలు రాగా ప్రధాన కార్యాలయంలో 46 వచ్చాయి. కూకట్‌పల్లిజోన్‌లో 38, శేరిలింగంపల్లి 7, ఖైరతాబాద్-2, ఎల్‌బీనగర్-7, చార్మినార్-2, సికింద్రాబాద్- 15 విన్నపాలు వచ్చాయి.

అదుపు తప్పిన కారు బీభత్సం

- మూడు ఆటోలు, కారు ధ్వంసం

బంజారాహిల్స్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): అదుపుతప్పిన కారు బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో మూడు ఆటోలు, కారు ధ్వంసం అయ్యాయి. బంజారాహిల్స్ నుంచి శ్రీనగర్‌కాలనీకి వైపునకు వెళుతున్న బాలెనో కారు మెడ్‌ప్లస్ మెడికల్ షాపు వద్దకు రాగానే అదుపుతప్పింది. అక్కడే రోడ్డు పక్కకు ఉన్న మూడు ఆటోలను, కారు ఢీ కొట్టింది. డివైడర్ మీద ఎక్కి ఆగింది. అనంతరం కారులో మద్యం మత్తులో ఉన్న ఐదుగురు వ్యక్తులు కిందకు దిగి అక్కడి నుంచి పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



కార్తీక సోమవారం పురస్కరించుకొని ఫిలింనగర్ దేవస్థానంలో మాజీ కార్పొరేటర్ మామిడి లక్ష్మీబాయి నర్సింగరావు తదితరులు వైభవంగా అయ్యప్ప పడిపూజను నిర్వహించారు.

(బంజారాహిల్స్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి)

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ గోపి తెలిపారు. 11కేవీ ఊడ్స్ అపార్ట్‌మెంట్, ఎల్వీ ప్రసాద్‌మార్గ్ ఫీడర్ల పరిధిలోని హుడా ఎంక్లేవ్, అశ్వినిలేఔట్, డీకేనగర్, ఎన్‌ఎండీసీ,హనుమాన్ టెంపుల్, పార్క్‌హయత్ వెనుక ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ బీఎన్‌ఆర్ హిల్స్ రోడ్ నంబర్ 14 ఫీడర్ల పరిధిలోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 51, 70, నందిహిల్స్, బీఎస్‌ఆర్ హిల్స్, సైలెంట్ వ్యాలీ పార్క్, హుడా ఎంక్లేవ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎమ్మెల్సీ కవిత ఇంటి ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

గ్రీన్‌ల్యాండ్స్ పరిధిలో..

మరమ్మతుల కారణంగా గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని 11 కెవి మెథడిస్ట్ కాలనీ, ఎస్‌ఆర్‌ఆర్ పురం ఫీడర్ల పరిధిలోని మెథడిస్ట్ కాలనీ, రైల్వే ట్రాక్ రోడ్, సెంట్ ఫ్రాన్సిస్ కాలేజ్, రాక్ గార్డెన్ పార్క్, ఎస్‌ఆర్‌ఆర్ పురం సైట్-1, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ గ్రీన్‌పార్క్ హోటల్, రాజీవ్‌నగర్ కాలనీ ఫీడర్ల పరిధిలోని గ్రీన్‌పార్క్ హోటల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, కళ్యాణ్‌నగర్, రాజీవ్‌నగర్, బీఎస్‌పురి కాలనీ, సివెల్ కో ఆపరేటివ్ సొసైటీ ప్రాంతం, జయంతినగర్, శ్రీరామ్‌నగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ చరణ్ సింగ్ తెలిపారు.



జోషి కంపౌండ్‌లో రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సామల హేమ

సీసీ రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టాలి

బౌద్ధనగర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వేగంగా పూర్తి చేయాలని సీతాఫల్ మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ అధికారులకు సూచించారు. సోమవారం డివిజన్ పరిధిలోని జోషి కంపౌండ్‌లో అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయని స్థానికులు కార్పొరేటర్‌కు దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి నూతన స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దాదాపు రూ 33 లక్షలతో సీసీ రోడ్డు పనులను చేపట్టామని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు రాజా సుందర్ పాల్గొన్నారు.

'మోండా' డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించాలి



జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

సికింద్రాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మోండా మార్కెట్ డివిజన్‌లోని పలు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కార్పొరేటర్ కొంతం దీపిక కోరారు. సోమవారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బలరాం బ్లాక్స్ వద్ద ఉన్న జీహెచ్ఎంసీ పార్కులో నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నదని వివరించారు. చెట్లు పెరిగాయని, టైల్స్‌కు మరమ్మతులు చేయాలని, పార్కుకు నేమ్ ప్లేట్ ఏర్పాటు చేయాలని కోరారు. సెయింట్ ఆన్స్ ఎదురుగా ఉన్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్వహణలోపం కారణంగా పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారని జోనల్ కమిషనర్‌తో చెప్పారు. ముఖ్యంగా విద్యార్థినులు రోడ్డు దాటడానికి అవస్థలు పడుతున్నారని తెలిపారు. తక్షణమే ఫుట్‌ఓవర్ వంతెన పనులను పూర్తి చేయాలని ఆమె కోరారు. కార్పొరేటర్ వెంట బీజేపీ నాయకుడు కొంతం నరేష్ తదితరులున్నారు.



నందమూరినగర్ బస్తీలో ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకుంటున్న బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ

నందమూరినగర్ బస్తీలోని
సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం

బోయిన్‌పల్లి, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): నందమూరినగర్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం కంటోన్మెంట్ బోర్డు ఆరో వార్డు పరిధిలోని నందమూరినగర్‌లో బస్తీబాట, బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. బస్తీలో స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. భూగర్భ డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు వివరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బోర్డు పరిధిలో త్వరలో భూగర్భ డ్రైనేజీ సమస్యలను ఎరిష్కరిస్తామన్నారు. నందమూరినగర్ బస్తీ అభివృద్ధికి కృషిచేస్తానని హామీనిచ్చారు. స్థానికంగా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తానని అన్నారు. దేశాభివృద్ధికి శ్రమిస్తున్న ప్రధాని మోదీకి అండగా ఉండడానికి ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అజయ్, ప్రతీక్ జైన్, రవీంధర్‌రెడ్డి, బాబూరావు, బస్తీవాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు శ్యాంసన్‌రాజు

'కేంద్రం' నుంచి బకాయిలను తీసుకురండి

సికింద్రాబాద్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నామినేట్ బోర్డు సభ్యుడు జే. రామకృష్ణ చేతనైతే కేంద్ర రక్షణశాఖ వద్ద పేరుకుపోయిన వందల కోట్ల సర్వీస్ చార్జీ బకాయిలను వెంటనే తీసుకురావాలని కంటోన్మెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్యాంసన్ రాజు డిమాండ్ చేశారు. సోమవారం రసూల్‌పూరాలో విలేకరుల సమావేశంలో శ్యాంసన్ రాజు మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని మిలిటరీ కార్యాలయాలు, స్థావరాలు, క్వార్టర్స్‌కు కంటోన్మెంట్ అందిస్తున్న సేవలకుగాను చెల్లించాల్సిన సర్వీసు చార్జీలు రూ. 900 కోట్లకుపైగా రక్షణ శాఖ బకాయిపడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై తరచూ విమర్శలు చేస్తున్న రామకృష్ణ. కేంద్ర పెద్దలతో మాట్లాడి సర్వీసు చార్జీల బకాయిలను వసూలు చేయాలని అన్నారు. ఈ బకాయిలు వసూలైతే కంటోన్మెంట్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, యాదగిరి, నాగేష్ యాద్, ఇటికె గోపి, మహ్మద్ జిలానీ, అజయ్‌కుమార్, ఎండీ.గౌస్, మహేందర్, ఇ.సురేష్, మహేష్‌యాదవ్, అస్గర్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ వర్సిటీలో నిరసన వ్యక్తం చేస్తున్న జేఏసీ నేతలు, ఉద్యోగులు

27న అంబేడ్కర్ వర్సిటీలో వంటా వార్పు

హైదరాబాద్‌సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి అంబేడ్కర్ వర్సిటీలో భూ కేటాయింపు లేఖను ఉపసంహరించుకోవాలని ఈ నెల 27న వర్సిటీలో 'వంటా వార్పు' కార్యక్రమం నిర్వహించనున్నట్టు వర్సిటీ ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) చైర్‌పర్సన్ ప్రొ.పల్లవీ కాబ్దే తెలిపారు. డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో పది ఎకరాల స్థలం జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జేఎన్ఏఎఫ్ఏయూ)కు కేటాయించాలనే ప్రభుత్వ లేఖను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జూబ్లీహిల్స్ వర్సిటీ ఆవరణలో సోమవారం ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. జేఏసీ కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా.పి.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో 60 రోజులుగా నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధకరమన్నారు. నిరసనలో జేఏసీ నేతలు ప్రొ.పుష్పా చక్రపాణి, ప్రొ. ఆనంద్ పవార్, ప్రొ.చంద్రకళ, డా.ప్రమీలా కౌతావత్, ప్రొ.మేరీ సునందా, కాంతం ప్రేమ్‌కుమార్, బ్రహ్మానంద నాయుడు, డా.అవినాష్, డా.కిషోర్, డా.రాఘవేంద్ర, అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నేతలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత

ట్రాఫిక్ ఉల్లంఘనులపై కఠిన చర్యలు: సిటీ ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్



ట్రాఫిక్ నిబంధనలు పాటించిన వారికి ప్రసంసాప్రతం అందజేస్తున్న ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్

హైదరాబాద్ సిటీ, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): యథేచ్ఛగా ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతీ ఒక్కరి బాధ్యత అని హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం టి.టి.ఐ (ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్) బేగంపేట్‌లో ట్రాఫిక్ ఉల్లంఘన దారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు, నివారణ అంశంపై అవగాహన కలిగించారు. చాలా మందికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేకపోవడం వలన ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్ మీద ఫుట్‌పాత్ లేనప్పుడు కుడివైపున మాత్రమే నడవాలి. దాని వలన ఎదురు వచ్చే వాహనాలను గుర్తించి ప్రమాదాలను నివారించవచ్చు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపరాదు. మద్యం తాగిన వారు ఆటో లేదా ఏదైనా ట్రాన్స్‌పోర్టు వాహనంలో వెళ్లాలని' అన్నారు. అలా చేయడం వల్ల వారి కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉంటారని సిటీ ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ చెప్పారు. మద్యం మానివేయడం మంచిదని దాని వలన కుటుంబంలో, సమాజంలో మంచి గుర్తింపు ఉంటుంది అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా మాత్రమే కాకుండా అవగాహనా కార్యక్రమాల ద్వారా కూడా ట్రాఫిక్ ప్రమాదాలను నివారించడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివరించారు. ప్రతి సిటిజెన్‌కు ట్రాఫిక్ నియమాలు, నిబంధనల గురించి తప్పకుండా తెలిసి ఉండాలన్నారు. కార్యక్రమములో సుమారు 250 మంది ట్రాఫిక్ ఉల్లంఘన దారులు, నార్త్‌జోన్ ఏసీపీ జి. శంకర్రాజు, బేగంపేట టీటీఐ ఇన్‌స్పెక్టర్ వి .రాంచందర్, బేగంపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పాపయ్య, సిబ్బంది అయాన్, కృష్ణ, హీరో మోటోకార్ప్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ సాదిక్‌సాగర్, సూపర్‌వైజర్ శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబానికి వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ కృషి



రాజయ్య కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

మారేడుపల్లి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ప్రతీ కుటుంబానికి వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ పేర్కొన్నారు. బోయినపల్లికి చెందిన రాజయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకున్నారు. రాజయ్య ఆర్థిక పరిస్థితిని ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండు నుంచి మంజూరు అయిన ఎల్‌వోసీ పత్రాన్ని సోమవారం పికెట్‌లోని క్యాంపు కార్యాలయంలో రాజయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఆస్పత్రులలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, పేదలు వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా ఆరోగ్యశ్రీని అమలు చేస్తున్నామన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను, ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అన్ని దేవాయాల వద్ద భద్రత కల్పించాలి: శ్రీగణేష్

సికింద్రాబాద్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని దేవాలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఎమ్మెల్యే శ్రీగణేశ్ కోరారు. ముత్యాలమ్మ ఘటన నేపథ్యంలో సోమవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌ను ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా ఇతక ఆలయాల వద్ద తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.



ఎరుపురంగు చీరలో
బల్కంపేట ఎల్లమ్మ దర్శనం

అమీర్‌పేట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం పురస్కరించుకుని బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాల ప్రారంభం నుంచి రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. సోమవారం ఎరుపురంగు చీరలో అలంకృతురాలై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అర్చకులు, కార్తీక పురాణాలను వినిపించారు. కార్యక్రమంలో ఈవో కృష్ణ, ఛైర్మన్ సాయి బాబా గౌడ్, ప్రధాన అర్చకులు అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కార్తీక సోమవారం సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి దేవస్థానం ప్రాంగణంలోని శ్రీవీరభద్రస్వామి దేవాలయంలో సోమవారం శివునికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు పాల్గొన్నారు.
- సికింద్రాబాద్(ఆంధ్రజ్యోతి)

గ్రామకార్యదర్శుల
సమస్యలను పరిష్కరించాలి

● పీఆర్ఆర్‌డీ డైరెక్టర్‌కు వినతి

హైదరాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామకార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ జి.సృజనను తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈమేరకు సోమవారం పీఆర్ఆర్‌డీ కార్యాలయంలో టీజీపీఎస్ఏ అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, ఇ.శ్రీనివాస్ తదితరులు డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఔట్ సోర్సింగ్ విధానంలో కాకుండా రెగ్యులర్‌గా నియామకాలు జరపాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. జనాభా, ఆదాయం ప్రాతిపదికగా రాష్ట్రంలోని 12,962 గ్రామ పంచాయతీలను గ్రేడ్ 1, 2, 2,4 గ్రేడులుగా.. పునర్వ్యవస్థీకరణ జరిపి సర్వీసు నిబంధనల్లో మార్పు చేయాలని, కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. పంచాయతీ రాజ్ చట్టం 2018లోని పంచాయతీ కార్యదర్శులకు సంబంధించిన సెక్షన్లలో ఇబ్బందికరంగా ఉన్న సెక్షన్లకు కొన్ని సవరణలు చేయాలని తెలిపారు. వీటితోపాటు కార్యదర్శులు, గ్రామ పంచాయతీలకు సంబంధించిన 21 అంశాలను సూచిస్తూ.. ప్రభుత్వం ద్వారా వాటి పరిష్కారం కోసం కృషిచేయాలని వారు కోరారు.



భోజనం వడ్డిస్తున్న వాకర్స్ అసోసియేషన్ నిర్వాహకులు

కేఎల్‌వై పార్కులో వన భోజనాలు

అమీర్‌పేట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డివిజన్‌లోని కంజర్ల లక్ష్మీనారాయణ యాదవ్(కేఎల్‌వై) పార్కులో కార్తీక మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుని వాకర్స్ అసోసియేషన్, ఓం యోగా సాధన సమితి ఆధ్వర్యంలో వనభోజనాలను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపెల్లి రమేష్ గౌడ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్, యోగా సాధకులు పాల్గొన్నారు.



కాలిపోయిన గుడిసెలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

షార్ట్‌సర్క్యూట్ కారణంగా చెలరేగిన మంటలు

● మూడు గుడిసెలు అగ్నికి ఆహుతి ● కాలిబూడిదైన సామగ్రి, దుస్తులు

బంజారాహిల్స్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): షార్ట్‌సర్క్యూట్ కారణంగా గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదం జూబ్లీహిల్ డివిజన్‌లో చోటు చేసుకుంది. నందగిరిహిల్స్ సమీపంలోని గురుబ్రహ్మనగర్‌లో నివాసముంటున్న గిరిజనులు సోమవారం తెల్లవారుజామున పనులకు వెళ్లిపోయారు. కొద్దిసేపటికి హై ఓల్టేజీ కారణంగా షార్ట్‌సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగాయి. మూడు గుడిసెలు అగ్నికి ఆహుతి కాగా, గుడిసెల్లోని సామగ్రి, దుస్తులు కాలిబూడిదయ్యాయి. ఆ సమయంలో గుడిసెల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి వచ్చి మంటలను ఆర్పివేశారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ గురుబ్రహ్మనగర్‌కు వచ్చి కాలిపోయిన గుడిసెలను పరిశీలించారు. గురుబ్రహ్మనగర్ ఏర్పడి 30 ఏళ్లు అవుతున్నా ఇక్కడ నివాసం ఉంటున్న గిరిజనులకు పక్కా గృహాలు అందుబాటులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి ఇక్కడ డబుల్ బెడ్‌రూంలు నిర్మించాలని విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. ఇంతలో ఎన్నికలు రావడంతో మరుగున పడిందని ఇప్పటికైనా పాలకులు బస్తీవాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ప్లాస్టిక్ స్క్రాప్, చిప్స్ గోదాముల్లో అగ్నిప్రమాదం

పహాడిషరీఫ్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): పహాడిషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధి శ్రీరామ్‌కాలనీలోని ప్లాస్టిక్ స్క్రాప్, చిప్స్ గోదాముల్లో అగ్నిప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తుల్జాభవాని బార్ సమీపంలోని చిప్స్ గోదాంలో ఆదివారం రాత్రి ఒంటి గంట సమయంలో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. మంటల ధాటికి పక్కనే ఉన్న మరో మూడు గోదాములు అగ్నికి ఆహుతయ్యాయి. దాదాపు నాలుగు ప్లాస్టిక్ స్క్రాప్ కంపెనీల్లో అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్నిప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

10 కిలోల గంజాయి స్వాధీనం ● ఆరుగురి అరెస్ట్



పట్టుకున్న గంజాయి, పోలీసుల అదుపులో నిందితులు

అల్వాల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు పాత నేరస్థులను, కొనుగోలు చేస్తున్న మరో ముగ్గురిని అల్వాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. బోయిన్‌పల్లి హస్మత్‌పేట్ ప్రాంతానికి చెందిన శేఖర్(28), రవి నాయక్(25), మధుసూదన్(25) పాత నేరస్థులు. వారు ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌లోని అరకు నుంచి 10 కిలోల గంజాయిని తీసుకొచ్చి ఆదివారం రాత్రి గ్రీన్‌ఫీల్డ్స్‌కాలనీ నారాయణ స్కూల్ సమీపంలోని మైదానం వద్ద గంజాయిని విక్రయించేందుకు వేచి ఉన్నారు. సోమవారం సరకు కోసం అక్కడికి వచ్చిన హస్మత్‌పేట్ ప్రాంతానికి చెందిన కళ్యాణ్(23), రాజు(24), సరేష్(25) గంజాయిని కొనుగోలు చేస్తుండగా ఆరుగురిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్‌ఐ తెలిపారు.

చెత్తను తొలగించనందుకు..
డీసీ, ఏఎంఓహెచ్‌లకు షోకాజ్..!

● ఏడు సర్కిళ్ల అధికారుల వివరణ కోరుతూ జారీ

హైదరాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై చెత్త తొలగింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ పలువురు డీసీలు, ఏఎంఓహెచ్‌లకు పారిశుధ్య విభాగం సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పర్యవేక్షణ లోపం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించకపోవడం వల్లే ఈ దుస్థితి.. మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. నిత్యం 100 శాతం చెత్తకుప్పలు తొలగించాలని కమిషనర్ కే ఇలంబరిది పలుమార్లు నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో ఆదేశించారు. మధ్యాహ్నం 2.30 గంటలలోపు చెత్త తొలగింపు పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సికింద్రాబాద్, ఖైరతాబాద్, చార్మినార్‌జోన్ల పరిధిలోని మెహిదీపట్నం, గోషామహల్, ఖైరతాబాద్, ముషీరాబాద్, బేగంపేట, మలక్‌పేట, సంతోష్‌నగర్ సర్కిళ్ల డిప్యూటీ మునిసిపల్ కమిషనర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఏఎంఓహెచ్)లకు షోకాజ్ జారీ చేశారు. నోటీసు అందిన 24 గంటల్లో వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



రవాణాశాఖ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జేఏసీ నాయకులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రవాణారంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని ఆటోడ్రైవర్స్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వెంకటేశం, ప్రవీణ్, శ్రీకాంత్, సత్తిరెడ్డి అశోక్, సలీం, మీర్జా రఫత్‌బేగ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో రవాణాశాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు కారణంగా నష్టపోయిన ఆటోడ్రైవర్లను ఆదుకోవాలన్నారు. అలాగే ఓలా, ఉబర్, ర్యాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూ వీలర్లను నిషేధించాలని, ఆటోలకు థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ప్రమాదబీమాను రూ.10 లక్షలకు పెంచడంతో పాటు దానిని సాధారణ మరణాలకు వర్తింపజేయాలన్నారు. కేంద్రం తీసుకొచ్చిన 2019 మోటారు వాహనాల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

మద్యం మత్తులో బ్లేడుతో దాడి

● ఇద్దరికి గాయాలు, పోలీసులు అదుపులో ఆరుగురు

బోయిన్‌పల్లి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఓ వ్యక్తి ఇద్దరు యువకులపై బ్లేడ్‌తో దాడి చేశారు. ఈ ఘటన బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన నితిన్, చందన్ కుమార్ బొలేరో వాహనాన్ని సొంత డబ్బుతో కొనుగోలు చేసి బోయినపల్లి జీవీఆర్ గార్డెన్స్ వద్ద ఉన్న 'హోల్‌సేల్ ఆన్ వీల్' సంస్థలో పెట్టి నడుపుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి సుమారు ఒంటిగంట సమయంలో అదేసంస్థలో పనిచేస్తున్న బోయిన్‌పల్లి ఆనంద్‌నగర్‌కు చెందిన యువకులు అరవింద్, సాయి, తేజ, ఖాన్, ఫైజాన్, బన్నీలతో ఓ పార్శిల్ అందించే విషయంలో ఫోన్‌లో నితిన్, చందన్‌కుమార్‌తో గొడవపడి దుర్భాషలాడారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అరవింద్, సాయి, తేజ, ఖాన్, ఫైజాన్, బన్నీ జీవీఆర్ గార్డెన్స్‌కు చేరుకొని నితిన్, చందన్ కుమార్‌లను పిలిపించారు. వారు అక్కడకి రాగానే గొడవ మరింత పెద్దదై ఒకరిని ఒకరు తోసేకున్నారు. ఈ ఘటనలో ఇరువురికి గాయాలు కావడంతో కోపంతో రగిలిపోయిన సాయి బ్లేడుతో నితిన్, చందన్‌కుమార్‌లపై దాడిచేసి పారిపోయాడు. తీవ్రంగాగాయాలైన నితిన్, చందన్‌కుమార్ బోయిన్‌పల్లి పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



నగదును ఎస్సై షాహేద్‌కు అప్పగిస్తున్న సతీష్‌యాదవ్, కిషోర్ యాదవ్

దొరికిన రూ.2 లక్షలు పోలీస్‌స్టేషన్‌లో అందజేత

అడ్డగుట్ట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై దొరికిన డబ్బును పోలీస్‌స్టేషన్‌లో అందజేసి నిజాయితిని చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. సికింద్రాబాద్ లాలాపేట్‌కు చెందిన సతీష్‌యాదవ్ సోమవారం లాలాపేటలోని అయ్యప్పస్వామి ఆలయ సమీపంలో రోడ్డుపై నడుకుంటూ వెళ్తున్నాడు. నడిరోడ్డుపై రూ. 2లక్షల నగదు కనిపించింది. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుడు కిషోర్ చెప్పగా, ఇద్దరు కలిసి లాలాగూడ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు అప్పగించారు. నిజాయితీని చాటుకున్న వారిని పోలీసులు అభినందించారు.



వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ ఏసీపీ హన్మంతరావు

దారి దోపీడిలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

● 3 సెల్ ఫోన్లు, ఆటో, కత్తి స్వాధీనం

అమీర్‌పేట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): దారి దోపిడీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 3 సెల్‌ఫోన్లు, ఆటో, ఓ కత్తిని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులుతో కలిసి బాలానగర్ ఏసీపీ హన్మంతరావు వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అభిషేక్ కుమార్ నగరంలోని ఆర్‌సీపురంలో నివాసముంటూ ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. సొంత పనిమీద కర్నూల్‌కు వెళ్లిన అభిషేక్ కుమార్ ఈ నెల 16వ తేదీ రాత్రి ఎంజీబీఎస్‌లో బస్సు దిగాడు. ఇంటికి వెళ్లడానికి రోడ్డుపైకి వచ్చి ట్యాక్సీ కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ క్రమంలో ఆటోలో వచ్చిన ముగ్గురు ఎక్కడికి వెళ్లాలి అని అడుగగా, ఆర్‌సీపురం వెళ్లాలని అభిషేక్ చెప్పాడు. అతడితో మాట్లాడి బేరం కుదుర్చుకుని ఆటోలో ఎక్కించుకుని బయలుదేరారు. ఎర్రగడ్డ దాటిన తర్వాత భరత్‌నగర్ నుంచి యూటర్న్ తీసుకుని సనత్‌నగర్ రైల్వేస్టేషన్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకుపోయారు. అభిషేక్ కుమార్‌కు కత్తి చూపించి బెదిరించి అతడి వద్ద ఉన్న రూ. 4 వేల నగదు, సెల్‌ఫోన్ లాక్కున్నారు. అనంతరం మొబైల్ ఫోన్ పాస్‌వర్డ్ చెప్పమని బెదిరించి ఫోన్‌పే ద్వారా రెండు దఫాలుగా రూ, 1181, రూ, 12,700 ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. ఇంకా డబ్బు కావాలని భయపెట్టడంతో భయపడిన అభిషేక్ తన స్నేహితుడు రోహిత్‌పాల్‌కు ఫోన్ చేసి మరో రూ. 200లు నిందితుల ఖాతాలో వేయించాడు. అనంతరం ముఠా సభ్యులు అక్కడి నుంచి పారిపోయారు. బాధితుడి సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించారు. ఆటో డ్రైవర్ రాకూర్ సురేందర్ సింగ్(22), బిరాదర్ సంతోష్922), షేక్ హుజైర్ బాబా(23)ను సోమవారం భరత్‌నగర్‌లో అరెస్ట్ చేశారు.